జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ఆదివారం | 31 | ఆగస్టు | 2025 | పేజీలు: 13

### నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అధికారులు
## అప్రమత్తంగా ఉండాలి..
### హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్
2










### దేశ ప్రజలు సుఖ సంతోషాలతో
# చల్లగా ఉండాలి

ఓట్ల చోరీ ఎవరు చేశారో దేశ ప్రజలందరికీ తెలుసు

బాలాపూర్ మహా గణనాథుడి కి ప్రత్యేక పూజలు నిర్వహించిన

కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి

తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్ రామచందర్ రావు

అందెల శ్రీరాములు యాదవ్

కేంద్రమంత్రికి స్వాగతం పలికిన బాలాపూర్ ఉత్సవ కమిటీ



**మహేశ్వరం, ఆగస్టు 30,(ప్రజా జ్యోతి):** దేశ ప్రజల సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలని కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి అన్నారు.మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామం లోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహా గణనాథుడిని శనివారం నాడు కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు భాగ్యనగర్ గణేష్ ..మిగతా 2లో

### కోడంగల్‌లో కలెక్టర్
## ఆకస్మిక పర్యటన



**కొడంగల్ ఆగస్టు 30 ప్రజా జ్యోతి న్యూస్ :** కోడంగల్ పురపాలిక కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. శనివారం కొడంగల్ పురపాలిక పరిధిలో చేపడుతున్న వివిధ పనులను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలను సందర్శించిన క్రమంలో భవన , టాయిలెట్స్ మరమ్మత్తు పనులతో పాటు కంప్యూటర్ గదికి సంబంధించి ఎర్తింగ్ పనులను చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. భవన గదుల్లో లీకేజీలు ..మిగతా 2లో





## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

శంషాబాద్ మున్సిపాలిటీలో పలు వినాయక మండపాలలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు వడ్డించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

రాజేంద్రనగర్, ఆగష్టు 30 (ప్రజా జ్యోతి) విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలలో స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆ గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వినాయక మండపాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం లో పాల్గొని భక్తులకు వడ్డించారు. ఈ సందర్భంగా ..మిగతా 2లో

### డ్రైనేజ్ పనుల
## పరిశీలన

పనులను వేగవంతం చేయండి

ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** చైతన్యపురి డివిజన్ పరిధిలోని దిల్ సుఖ్ నగర్ కమ్యూనిటి హాల్ వద్ద రోడ్డు మీద జరుగుతున్న వరదనీటి డ్రైన్స్ పనుల్లో భాగంగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు .దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో చిన్నపాటి వర్షానికి మీద నుంచి వచ్చే బస్ డిపో దగ్గర నుంచి,రాజధాని థియేటర్,చుట్టుపక్కల ..మిగతా 2లో

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి



**మొదటి పేజీ తరువాయి...**

మాట్లాడుతూ ప్రతి ఒక్కరి జీవితాల్లో విఘ్నాన తొలగించి అందరికీ ఐశ్వర్యం ఆరోగ్యం ప్రసాదించాలని విఘ్నేశ్వరుడిని ప్రార్థిస్తున్నట్లు పేర్కొన్నారు. వాడవాడల వెలసిన గణేష్ మండపాలలో భక్తులతో పూజలు నిర్వహించుకోవాలని కోరారు. గణపతి నవరాత్రుల సందర్భంగా అన్నీ మండపాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులు చూడాలన్నారు. ఈ సంవత్సరం వినాయక మండపాలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సౌకర్యం కల్పిస్తుందని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పష్టం చేశారు. విఘ్నాలను తొలగించే విగ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ సిఐ బాలరాజు, శంషాబాద్ మున్సిపాలిటీ మాజీ చైర్పర్సన్ సుష్మా రెడ్డి, వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గూడల వెంకటేష్ గౌడ్, నాయకులు గణేష్ గుప్త, మహేందర్ రెడ్డి, మల్లేష్ ముదిరాజ్, మేకల వెంకటేష్, అజయ్, జహంగీర్ ఖాన్, సంజయ్ యాదవ్, ముద్దం మల్లారెడ్డి, చేవెళ్ల ప్రసాద్, సతీష్ రెడ్డి, దత్తు, బొబ్బిలి కృష్ణయ్య, శంకర్, సతీష్, కుమార్, నందు, విట్టల్ నాథ్ గౌడ్,టిడిపి జంగయ్య, కిట్టు, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, మెరుగు సురేష్, మనోహర్ గౌడ్, నాగేష్ ప్రవీణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ పనుల పరిశీలన

**మొదటి పేజీ తరువాయి...**

నుండి వర్షపునీరు ఇక్కడ ఉన్న డ్రైన్స్ లైన్స్ చిన్నగా ఉండడం వల్ల వర్షపునీరు ఇక్కడ నిల్చుండడం జరుగుతుంది.ఇట్టి రోడ్డు మీద పోయే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఇక్కడ ఉన్న డ్రైన్స్ పెద్దగా చేయించడం జరుగుతుంది అని తెలిపారు.ఇట్టి పనులు అతి త్వరలోనే పూర్తి కావడం జరుగుతుంది.రాబోయే రోజుల్లో ఇక్కడ వర్షపునీరు ఆగకుండా జరుగుతుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు తోట మహేష్ యాదవ్,డివిజన్ యువ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి,కాలనీ అధ్యక్షులు రాజేశ్వర్,జనరల్ సెక్రటరీ రోజా పద్మిని,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కోడంగల్‌లో కలెక్టర్ ఆకస్మిక పర్యటన



**మొదటి పేజీ తరువాయి...**

విరిగిపోయిన తలుపులు,  కిటికీల పనులను కూడా చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.  తదనంతరం నూతనంగా నిర్మించిన మున్సిపల్ భవనంలో పెండింగ్లో ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అన్ని పనులు నాణ్యతతో కూడుకొని ఉండాలని కాంట్రాక్టర్ కు సూచించారు.

కలెక్టర్ తో పాటు మండల తహసిల్దార్ దీపక్ శ్యామ్సన్ , మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్  లు ఉన్నారు. కొడంగల్ పురపాలిక పర్యటనలో భాగంగా శనివారం తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన దీపక్ శామ్సన్ జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.

# దేశ ప్రజలు సుఖ సంతోషాలతో చల్లగా ఉండాలి

**మొదటి పేజీ తరువాయి...**

ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్, రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి ఉత్సవ సమితి సభ్యులతో కలిసి వారిని ఘనంగా సత్కరించి బొజ్జ గణపయ్య మహా ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ ఆ మహా గణనాథుడి ఆశీస్సులు దేశ ప్రజలందరిపై ఉండాలని, ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరింత శక్తిని ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. దేశంలో ఓట్ల చోరీ ఎవరు చేశారో దేశ ప్రజలందరికీ తెలుసు అని ఆయన అన్నారు. బిజెపి ప్రభుత్వం ఓట్ల చోరీ చేస్తే తెలంగాణ కర్ణాటక ఇతర రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం ఎందుకు రాలేదని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల సంఘం కలెక్టర్ ఇతర అధికారులు పారదర్శకంగా నిర్వహించారని ఎక్కడ ఓట్ల చోరీ జరగలేదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ 1990 కోట్లను ఓట్ల చోరీ చేసి గెలిచిందన్నారు.కాంగ్రెస్ ఉనికి కోసం బిజెపి ప్రభుత్వం పార్టీ  పై కుట్రలు చేస్తుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలు దేశ ప్రజలు నమ్మడం లేదని ఆయన అన్నారు.ప్రపంచం గర్వించదగ్గ పాలన మోడీ చేస్తున్నారని ఆయన అన్నారు.







ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి ఆలే భాస్కర్, యువ మోర్చా జాతీయ నాయకులు బద్దం మహిపాల్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు, బడంగ్ పెట్ కార్పొరేషన్, మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు హిందూ సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా అధికారులు

# అప్రమత్తంగా ఉండాలి..

**హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్.**

**సికింద్రాబాద్ ఆగష్టు 30 (ప్రజా జ్యోతి):** గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్బంగా నిర్వహించే నిమజ్జనోత్సవాలు సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన భద్రత చర్యలపై స్థానిక పోలీస్ అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ సూచించారు.శనివారం నార్త్ జోన్ డిసిపి కార్యాలయంలో పోలీస్ కమీషనర్ నేతృత్వంలో గణేష్ నిమజ్జనం బందోబస్తుపై ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.గణేష్ నిమజ్జనోత్సవాల పురస్కరించుకొని శాంతిభద్రతల పరిరక్షణకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.విగ్రహాల దొంగతనం లాంటి నేరాలను నివారించడానికై స్థానిక పోలీసులు,వాలంటీర్లు నిరంతరం ప్రత్యేక నిఘా ఉంచాలని,అదేవిధంగా ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అన్నివర్గాల ప్రజలు నివాసం ఉండే ప్రాంతాల్లోని విగ్రహాల నిమజ్జనానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.సమస్యలు సృష్టించే వ్యక్తులు,రౌడీషీటర్ల కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.సైబరాబాద్,రాచకొండ కమిషనరేట్ ల పొరుగు ప్రాంతాల నుండి వచ్చే విగ్రహాల వాహనాలకు సరైన పోలీసు ఎస్కార్ట్ ఉండేలా చూడాలని తెలిపారు.ముఖ్యంగా

రాత్రిపూట విగ్రహాల వద్ద నిర్వాహకులు,వాలంటీర్లు తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.గతంలో గణేష్ విగ్రహాల నిమజ్జనం సమయంలో జరిగిన లోటు పాట్ల గురించి,శాంతిభద్రతల విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమావేశంలో చర్చించారు.గణేష్ విగ్రహాలను త్వరగా నిమజ్జనం చేసేందుకు అవసరమైన కార్యాచరణ ప్రణాళికపై



చర్చించి,అధికారులకు సూచనలు చేసారు.అనంతరం నార్త్ జోన్ లోని ముఖ్యమైన గణేష్ మండపాల వద్ద ఆకస్మిక తనిఖీ నిర్వహించి,మండపాల నిర్వాహకులతో,వాలంటీర్లతో మాట్లాడారు.ఆయా మండపాల వద్ద భద్రతను పరిశీలించి సూచనలు ఇచ్చారు.వర్షాలు పడుతున్నందున మండపాల నిర్వాహకులు అందరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని,ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని వారికి సుచించారు.గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా భక్తులు,ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో నార్త్ జోన్ డిసిపి సాధన రశ్మి పెరుమాల్,ఎస్ బి డిసిపి కె అపూర్వ రావు,ట్రాఫిక్ డిసిపి బికె రాహుల్ హెగ్డే,డిసిపి టాస్క్ ఫోర్స్ డిసిపి వైవిఎస్ సుదీంద్ర,అడిషినల్ డిసిపిలు,ఎసిపిలు నార్త్ జోన్‌లోని ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన నిరూపేదలకు

# ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి

**బిజెపి నాయకులు వడ్ల వెంకటేశం చారి,**



**ధారూర్ ఆగస్ట్ 30(ప్రజా జ్యోతి)** నిజమైన అన్ని అర్హతలు ఉన్న నిరూపేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని బిజెపి నాయకుడు వడ్ల వెంకటేశం చారి అన్నారు.శనివారం మిడియా ప్రతినిధులతో మాట్లడుతూ...గ్రామంలో అర్హలైన నిరూపేదలకు ఇందిరమ్మ ఇల్లును మంజూరు చేయాలి కానీ గ్రామంలో ఉన్న ఇందిరమ్మ కమిటీ సభ్యులు వారికి మాత్రమే ఇల్లు మంజూరు చేయించుకోని,నిజమైన నిరూపేదలు అర్హత కల్గిన వారికి మోసం చేస్తున్నాం ని పేర్కోన్నారు.పార్టీలకు అతీతంగా నిజమైన అర్హతను బట్టి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎన్నికల కు ముందు ఆరు ఆగ్యారంటీలు అన్నారు.కానీ ఇప్పటీ వరకు పేద ప్రజలకు మీరు అందించిన పథకాలు అందలేదన్నారు.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో అన్ని ఉన్నవారికే మంజూరు చేశారని,నిజమైన అర్హత కల్లిన వారికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలేదన్నారు.కాంగ్రేస్ పార్టీ వాళ్లకు మాత్రమే ఇందిరమ్మ ఇళ్లు అంటున్నారు.కాంగ్రేస్ పార్టీ వారికే ఇందిరమ్మ ఇళ్లు అంటే గ్రామాలలో ఉండే నిరూ పేదల పరిస్థితి ఎమిటని ప్రశ్నించారు.అధికారులు కాంగ్రేస్ పార్టీ నాయ కులకు బయపడి పని చేస్తున్నట్లు తెలుస్తుందని అన్నారు. ఇప్పటికైన ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ఉన్న నిరూపేదలను దృష్టిలో పెట్టుకోని వారికి న్యాయం జరిగే విధంగా చేయాలన్నారు.ఇందిరమ్మ ఇళ్ల విషయంలో నిరూ పేదలకు ఆన్యాయం జరగకుండా, న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు.ఇందిరమ్మ కమిటీ నిరూపేదలకు పథకాలు అందించే విధంగా ఉండాలని,నిజమైన లబ్దిదారులను ఎంపిక చేసి వారిని ఆదుకోవాలన్నారు. ఇప్పటకైన సీఎం రేవంత్ రెడ్డి స్వంత జిల్లా,స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నియోజక వర్గం లో ఇలాంటిది జరగడం ఎంతవరకు సమాంజసనం మని అన్నారు.పజా పాలన అంటునారు.

కానీ పజలకు న్యాయం జరగనపుడు పజా పాలన ఎట్లా అయితదని ప్రజలకు

న్యాయం చేస్తేనే ప్రజా పాలన అవుతుందని పేర్కోన్నారు.

## నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ**



**పరిగి, ఆగష్టు 30 (ప్రజాజ్యోతి) :** గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు కారణంగా, పరిగి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బారీ ఎత్తున్న పంట నష్టం జరిగింది అని, వ్యవసాయ అధికారులను బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలియజేశారు. అలాగే యూరియా కొరతను అధికారుల దృష్టికి తీసుకోచ్చారు. ప్రజలకు తప్పుడు సమాచారం ఇవ్వకూడదు అని యూరియా లేకున్నా శుక్రవారం వ్యవసాయ కార్యాల యంలో యూరియా ఉంది అని చెప్పిన అధికారులు, తీర అక్కడికి వెళ్లి విచారణ చేయగా ఇక్కడ యూరియా లేదు అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

గ్రామాల వారిగా నష్ట పోయిన రైతులకు నష్ట పరిహారం అందించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిగి వ్యవసాయాభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ ఛైర్మన్ అశోక్, మాజీ ఎంపీపీ అరవింద్ పంతులు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మాజీ జడ్పీటీసీ కోఆప్షన్ మెంబర్ మీర్ మెహమూద్ అలీ, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, ఎదిరే కృష్ణ, రవీందర్, జాక్ రవి, పార్టీ యువ నాయకులు ఆనంద్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూలిపోయి ఆస్తి నష్టం జరిగిన ప్రజలను ఆదుకోవాలి

**పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**పరిగి, ఆగష్టు 30 (ప్రజాజ్యోతి) :**పరిగి మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురిసిన నేపధ్యంలో ఇల్లు కూలిపోవడం, ఇల్లు కూలిపోయి గాయాలు పాలవడం, వివిధ రకాలుగా నష్టపోయిన ప్రజలను ఆదుకోవాలని బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం పరిగి తహసీల్దార్ కార్యాలయంలో పరిగి మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు వినతి పత్రం అందజేసి నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ వర్షాలకు ఇల్లు కూలిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని, కూలిపోయిన ఇళ్ల వివరాలు తహసీల్దార్ తెలుసుకొని, నష్టపరిహారం అంచనా వేసి నివేదిక పంపి వేంటనే బాధితులకు ఆర్థిక సహాయం అందేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ ఛైర్మన్



అశోక్, మాజీ ఎంపీపీ అరవింద్ పంతులు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మాజీ జడ్పీటీసీ కోఆప్షన్ మెంబర్ మీర్ మెహమూద్ అలీ, సీనియర్



నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, ఎదిరే కృష్ణ, రవీందర్, పార్టీ యువ నాయకులు ఆనంద్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి.

**మండల అభివృద్ధి అధికారి నర్సిములు.**



**ధారూర్ ఆగస్ట్ 30 (ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు రాజకీయ నాయకులు తమ వంతు సహకారం అందించాలని మండల అభివృద్ధి అధికారి నర్సిములు కోరారు.శనివారం స్థానిక సంస్థల ఎన్నికల ఓటర్ జాబితా,పోలింగ్ స్టేషన్ ల గురించి వివిధ రాజకీయ పార్టీల నాయకులతో మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి నర్సిములు మాట్లాడుతూ...స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఆయా గ్రామ పంచాయితీలలో ఓటర్ల జాబితాలో పోలింగ్ స్టేషన్ ల విషయంలో ఏదైనా అభ్యంతరాలు ఉంటే స్వీకరిస్తామన్నారు.ఓటరు జాబిత గ్రామ పంచాయితీ,వార్డుల వారిగా ఓటరు జాబితా సిద్ధం చేయడం జరిగిందని,వీటిలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే సరిచేసుకోవచ్చని అన్నారు. ఈ మండలంలో 34 గ్రామ పంచాయతీలలో 286 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు తెలిపారు. మండలంలో 36261,మంది ఓటర్లు నమోదు అయ్యారని, తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షఫీ ఉల్లా ఖాన్, సూపర్డెంట్ సుశీల్ కుమార్ షిండే,వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా 147 వ శనివారం అన్న ప్రసాదం

**హెూప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండ విజయ్ కుమార్**

**శేరిలింగంపల్లి,ఆగష్టు 30 (ప్రజాజ్యోతి):** హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద (భోజ) కార్యక్రమం శనివారం 147 వ వారం పూర్తి చేసుకుంది. శనివారం చేపట్టిన ఆన్న ప్రసాద కార్యక్రమంలో సుమారు 2000 పాల్గొని భోజనం చేయడం జరిగింది. తమ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న భోజన కార్యక్రమం లో వాలంటీర్లు భాధ్యత తో వ్యవ వారిస్తూ ముందుకు సాగడం పట్ల ప్రతి ఒక్క వాలంటరీకి హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ తెలిపారు. హెూప్ పౌండేషన్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న దాన కార్యక్రమంలో భాగంగా 2 వేల మంది పేదలు, నిత్యం కష్టపడి బతుకుతున్న కూలీలు



కడుపునిండ భోజనం అందుకోవడం జరిగిందని అన్నారు. ఉచిత భోజనం అందజే యడం పట్ల కూలీలు సంతోషం వ్యక్తం చేస్తున్నరని, కోంతమంది కూలిలు మాట్లాడుతు తాము రోజంతా కష్టపడితేగాని పూట గడవదని కానీ ప్రతి వారం కొండ విజయ్



కుమార్ భోజనం అందజేయడం గోప్ప ఉరట అని, భావోద్వేగంతో చెప్పరు.ఆకలితో అలమటిస్తున్న ఎందరో జీవితాలలో హెూప్ పౌండేషన్ ఒక ఆశ ను నింపిందని అన్నారు.ఈ కార్యక్రమంలో హెూప్ పౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల కోసమే ప్రాజెక్టుల పై డ్రామా...

**పూర్తి చేసింది బిఆర్ఎస్ గొప్పలు చెప్పుకునేది కాంగ్రెస్...**

**మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి**



**పరిగి, ఆగష్టు 30 (ప్రజాజ్యోతి) :** లక్ష్మి దేవిపల్లి, పాలమూరు రంగారెడ్డి,ప్రాజెక్ట్ పైన కేసులు వేసిందే కాంగ్రెస్ పార్టీ అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. పరిగి పట్టణపంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ ఉద్దండపూర్ ప్రాజెక్ట్ నీ ప్రారంభిస్తే 2 సంవత్సరాల్లో వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల ప్రాంతానికి నీళ్ళు వస్తాయి అని

ఉద్దండపూర్ ప్రాజెక్ట్ టెండర్ల రద్దును వెనక్కి తీసుకోవాలని అన్నారు. రిజర్వాయర్లు పూర్తి చేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వం అని, కనీసం కాలువలు తొవ్వలేని అసమర్థత కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. 20 నెలల్లో ప్రాజెక్టులకు తట్టెడు మట్టి పోయేలేని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, ప్రాజెక్ట్ ల గురించి మాట్లాడే అర్హత లేదని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధియే లక్ష్యంగా, వ్యవసాయ సాగే రైతుల జీవన విధానం గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతగానో శ్రమ చేసి, కేసులను ఎదుర్కొని ఒక్కో రిజర్వాయర్ ప్రాజెక్టు పూర్తి చేసింది తెలిపారు. లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును స్థానిక ఎన్నికల కోసమే మరో డ్రామాను కాంగ్రెస్ ప్రభుత్వం తెర పైకి తెచ్చిందని అన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వనికి బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు అని మహేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ ఛైర్మన్ అశోక్, మాజీ ఎంపీపీ అరవింద్ పంతులు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, పరిగి మాజీ ఏమంసి చైర్మన్ సురేందర్ కుమార్, పరిగి మండల పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు, మాజీ జడ్పీటీసీ కో ఆప్షన్ మెంబర్ మీర్ మెహమూద్ అలీ, సీనియర్ పార్టీ సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ లు మీర్ తాహేర్ అలీ, ఎదిరే కృష్ణ,జాక్ రవి, పార్టీ యువ నాయకులు ఆనంద్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుడికి ప్రత్యేక పూజలు



**తాండూర్ ఆగస్టు 30 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణం శాంతి నగర్,కోడంగల్ రోడ్డు మార్గంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో గణేష్ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. ఈ నెల 27న కొలువు తీరిన వినాయకుడికి పలువురు ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దేముల్ మాజీ జడ్పిటిసి ఉప్పరి స్వరూప,మల్లేశం దంపతుల ఆధ్వర్యంలో ఐదు రోజులుగా పూజలు అందుకుంటున్న గణనాథుడికి ఘనంగా వేడుకలు నిర్వహించడం కోసం ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో అక్కడి మహిళ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని ఆటపాటలతో నృత్యం చేసిన మహిళలు అందరిని అలరించారు. అలాగే పలువురు మహిళలు స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు . అనంతరం వినాయక మండపాల నిర్వాహకులు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు పాల్గొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఆదివారం రోజు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి నిమజ్జోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు.

## నూతన డిప్యూటీ తాసిల్దార్ గా చాంద్ పాషా



**బొంరాస్ పెట్ ఆగస్టు 30 ప్రజా జ్యోతి:** బొంరాస్ పేట మండల నూతన డిప్యూటీ తహశీల్దార్ గా శనివారం రోజు చాంద్ పాషా శనివారం బాధ్యతలు స్వీకరించారు.గతంలో దౌల్తాబాద్ మండల తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ ఇక్కడికి బదిలీపై రావడం జరిగింది. తన పరిధిలో వచ్చే భూ సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.రైతులకు వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.

## ఎస్బిఐ బ్యాంకులో చోరీయత్నం



**బషీరాబాద్ ఆగస్టు 30 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంకు లో దొంగల చోరీ యత్నం కలకలం రేపింది వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల కేంద్రంలో ఎస్బిఐ బ్యాంక్ లో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు తలుపుల తాళం పగలగొట్టి లో పలికి చొరబడ్డారు. బ్యాంకు లోపల అక్కడక్కడ తిరిగిన సిసి కెమెరాలో ముఖానికి మాస్కు ధరించి బ్యాగువేసుకున్న దృశ్యాలు కనబడుతున్నాయి, ఏమి దొరకకపోవడంతో అక్కడి నుంచి పరారయ్యారు. శనివారం రోజు బ్యాంకు సిబ్బంది వచ్చి చూసే వరకు మెయిన్ డోర్ తాళాలు పగలగొట్టింది గమనించి అక్కడక్కడ కొన్నిసామాగ్రి పడి ఉండడం చూసి వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. వెంటనే ఎస్ఐ నుమన్ ఆలీ ప్రత్యేక క్లూస్ టీం బృందానికి సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఎస్బిఐ మేనేజర్ ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు

## అప్పుల్లో సర్పంచ్‌లు,,

**కే, సి, ఆర్, సర్పంచ్ లను పట్టించుకోలేదని ఆరోపణలు,**



**ఘట్ కేసర్,అగస్ట్ 30, (ప్రజా జ్యోతి)** బి ఆర్ ఎస్, హయాంలో సర్పంచ్ లు చేసిన అభివృద్ధి పనులు నేడు అప్పుల పాలు చేశాయి, దీంతో సర్పంచ్ లు తలలు పట్టుకుంటున్నారు, ల క్షలకు లక్షలు అప్పులు తెచ్చి గ్రామాల్లో పనులు చేయించినా, ఇంతవరకు తమ డబ్బులు రాలేదని, అప్పుల వాళ్ళు ఇంటి చుట్టూ తిరిగి పోతున్నారని, ఏమి చేయాలో అర్థం కాని పరి స్థితిలో ఉన్నామని, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా ఘట్ కేసర్,మాజీ సర్పంచ్ లు, మేడిపల్లి మండలం కాచారాం సింగారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు, ,2019,20లో సర్పంచ్ గా గెలుపొందిన వెంకట్ రెడ్డి ఎన్నో అభివృద్ధి పనులు చేశాడు, సర్పంచ్ ల సమస్య ల పై మాజీ సి ఎం, కే సి ఆర్, ఒక్కసారైనా సర్పంచ్ ల సమస్య ల పై ఎందుకు సమావేశాలు ఏర్పాటు చేయలేదని,ఆరోపిస్తున్నారు,కనీసం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి గతంలో పని చేసిన సర్పంచ్ ల తో సమావేశం ఏర్పాటు చేసి, ఏ గ్రామ సర్పంచ్ ఎన్ని లక్షల పని చేశాడు, అతని పరిస్థితి ఏంటని కూడా తెలుసుకోక పో వడం భాదకరంగా ఉందన్నారు,

## గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**విఘ్నేశ్వరునికి ఘనంగా పూజలు నిర్వహించిన పాపి రెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి.**



**కూకట్ పల్లి, ఆగస్ట్ 30 (ప్రజా జ్యోతి) :** గణాలకు అధిపతి అయిన గణనాథుని ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని పాపి రెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని రోడ్డు నంబర్ 11 సి బ్లాక్ రోడ్డులో స్థానికులు ఏర్పాటు చేసిన వినాయక మండపానికి పాపి రెడ్డి నగర్ కాంటెస్టెడ్ అధ్యక్షుడు చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పూజలో పాల్గొని అన్న ప్రసాద కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి, ఇతర నాయకులు వినాయక మండప పెద్దలతో కలిసి విఘ్నేశ్వర స్వామి వారి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి ఆ దేవ దేవుడు విఘ్నేశ్వర స్వామినీ ప్రజలు అందరు చల్లగా ఆయురారోగ్యాలతో వుండలనీ కోరుకున్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు గడ్డం రాజేశ్వర రెడ్డి, దొడ్ల రామిరెడ్డి, మాయ రాజయ్య, చిట్టి రెడ్డి గోపాల్ రెడ్డి, తడికల రాజి రెడ్డి, మాయ బాలనర్శయ్య, తిరుపతి రెడ్డి, మల్లేశ్ యాదవ్, వంగూరి శరత్ రెడ్డి, మహేందర్ రెడ్డి, స్వామి, మల్ల రెడ్డి, కె వెంకట్ రెడ్డి, శ్రవణ్ గుప్త, గుమ్మాల దామోదర్ రెడ్డి, దొడ్ల సాయి రెడ్డి, రమేష్, సి వీ రమణా రెడ్డి, కూర జగదీశ్వర్, సాయి నాథ్ రెడ్డి, మహేష్, బట్టు నర్సింహ రెడ్డి, వీరచారీ, సత్యనారాయణ రెడ్డి, రవి, నరసింహ, లక్ష్మణ్, చెన్న కేశవరెడ్డి, శ్రీను మేస్త్రి, ప్రభాకర్, శ్రీకాంత్, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నాగ సముందర్ గ్రామంలో దోమల,గడ్డి మందు పిచికారీ

**గ్రామంలోని ఆయా వార్డుల్లో దోమల,గడ్డి మందు పిచికారీ,**

**దోమల మందును పిచికారీ చేసిన గ్రామపంచాయతీ సిబ్బంది,**

**ప్రజలు దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలి,**

**ఇండ్ల పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా ప్రజలు జాగ్రత్త పడాలి,**







ధారూర్ ఆగస్ట్ 30(ప్రజా జ్యోతి) వర్షాకాలం వర్షాలు విస్తారంగా కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు తమ ఇండ్లతో పాటు ఇండ్ల పరిసరాలను ఎల్లప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలని మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్ అన్నారు. శనివారం ఆయా వార్డుల్లో దోమల నివారణ కొరకు దోమల మందును గడ్డి మందు ను గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పిచికారీ చేయించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఇండ్లతో పాటు ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చూసుకోవాలని సూచించారు.ముఖ్యంగా ఇండ్లలో వివిధ ఆవసరాలకు వాడే నీరు వివిధ పాత్రల్లో డ్రమ్ముల్లో,హౌజుల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా చూసుకోవాలని,అదేవిధంగా ఇంటి పరిసరాలలో ఉండే మురుగు కాలువల్లో, చిన్న చిన్న గుంతల్లో ఎక్కువ రోజులు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ఇంటితోపాటు ఇంటి పరిసరాల్లో నీరు ఎక్కువ రోజులు నిల్వ ఉండడంతో దోమలు పెద్ద మొత్తంలో వృద్ధి చెందే అవకాశం ఉంటుం దని,దోమల నివారణకు ప్రతి ఒక్కరు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.ముఖ్యంగా వర్షాకాలం నేపథ్యంలో అంటువ్యాధులతో పాటు సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు ప్రతి ఒక్కరూ అనుక్షణం అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా రోగాల బారిన పడితే వెంటనే వైద్యులను సంప్రదించి వైద్య పరీక్షలు చేయించు కోవడంతోపాటు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కారోబార్ కొల్లి నర్సిములు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణనాథులను దర్శించుకున్న మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి



యాలాల్ ఆగస్టు 30 ప్రజా జ్యోతి యాలాల మండలం మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాజీ జెడ్పిటిసి సిద్ధిరాల శ్రీనివాస్ యాలాల్ మండలంలోని జరుగుతున్న వినాయక ఉత్సవాలాలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో గణనాథుని పూజలు చేశారు అనంతరం వారు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ ప్రజలు వినాయకుడి కృపతో క్షేమంగా ఉండాలని కోరుకుంటున్నారు వ్యాపార రంగంలో లాభాలు చేకూరాలని సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని యాలాల ప్రజలు కష్టాలు పోవాలని విగ్నేశ్వరుడు దూరం చేయాలని కోరుకున్నారు అనంతరం యాలాల మండల ప్రజలు ఆయుర్ ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వారు కోరుతున్నారు

## ఓటర్ లిస్ట్‌లో అవకతవకలు...!



పరిగి, ఆగష్టు 29 (ప్రజాజ్యోతి) : ఆగష్టు 28న విడుదల చేసిన ఓటర్ జాబితాలో అవకతవకలు వున్నట్లు మా దృష్టికి వచ్చింది అని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ముఖ్యంగా ఒక వార్డులో ఉండే ఓటర్ కార్డు మరొక వార్డులోకి వెళ్లింది అని అందులో కూడా కొంత మంది ఓటర్ ఐడెంటిటీ లేదు అని అన్నారు. ఓటర్ జాబితాను పారదర్శకంగా చేయాలని పరిగి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎంపిడిఓ ఎం.ఏ కరీం కు వినతి పత్రం ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ మున్సిపల్ ఛైర్మన్ అశోక్, మాజీ ఎంపీపీ అరవింద్ పంతులు, పిఏసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, మాజీ జడ్పీటీసీ కోఆప్షన్ మెంబర్ మీర్ మెహమూద్ అలీ, సీనియర్ నాయకులు ప్రవీణ్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు మీర్ తాహేర్ అలీ, ఎదిరే కృష్ణ, జాక్ రవి, రవీందర్, పార్టీ యువ నాయకులు ఆనంద్, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు ఇబ్బంది కలగకుండా జీవన్గి టు కరణ్ కోట్ అప్రోచ్ రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు



బషీరాబాద్ ఆగస్టు 30 ప్రజా జ్యోతి బషీరా బాద్ మండలం జీవన్గి టు కరణ్ కోట్ అప్రోచ్ రోడ్‌కు భారీ వర్షాలు పడడంతో వ్యవసాయ రైతులకు పొలాలకు వెళ్లాలంటే కల్వర్టు నుండి భారీగా వరద నీరు రావడం జరుగుతుంది బుష్యపోల్ల (వాడుక) మజీద్ ముందల ట్రాక్టర్లు, ఆటోలు, బైకులు, రైతులు అవతలికి వెళ్లాలంటే ఇబ్బందిగా ఏర్పడ్డది, ఇట్టి విషయాన్ని తాండూర్ ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డికి బషీరాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి ఇట్టి విషయం తెలపడం జరిగింది. వెంబడే ఆ కల్వర్టు దగ్గర వాడుకకు నాలుగు పైపులు వేసి తాత్కాలికంగా వర్షం పడితే వచ్చే వరద నీరును వెళ్లడానికి పరిష్కారంచేసుకొండని ఎమ్మెల్యే చెప్పడం జరిగింది, అట్టి పనులు శనివారం రోజు ఏఎంసీ చైర్మన్ మాధవరెడ్డి హిటాచి తో దగ్గరుండి చేయించడం జరిగింది. వాడుకకు పైపులు తాత్కాలిక మరమ్మతులు చేసిన సందర్భంగా అక్కడ వెళ్లి రైతులు గ్రామస్తులు ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపి సంతోష వ్యక్తం చేశారు. వర్షాకాలం అయిపోయిన వెంటనే జీవన్గి టు కరన్ కోట్ అప్రోచ్ రోడ్ పనులు అర్ధాంతరంగా ఆగిపోవడం జరిగింది అట్టి పనులను వెంటనే ప్రారంభించాలని జీవన్గి గ్రామస్తులు ఎమ్మెల్యేను కోరుతున్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరూ సీఎం సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలి




**బిఆర్ఎస్ నాయకులు.**

కుత్బుల్లాపూర్ ఆగష్టు 30(ప్రజా జ్యోతి) 126 - జగదిరిగుట్ట డివిజన్ పాపిరెడ్డి నగర్ కు చెందిన వనసర్ల గంగా లక్ష్మి భర్త వెంకట రామన్ (45), అంజయ్య నగర్ కు చెందిన క్రిష్ణ బిట్టు తండ్రి బాలరాజు (17)...127 -రంగారెడ్డి నగర్ డివిజన్ గిరి నగర్ కు చెందిన అఫ్రీన్ బేగం భర్త మీర్జా కుదుస్ బెగ్ (43),ఇందిరా గాంధీ నగర్ కు చెందిన భాగ్యలక్ష్మి భర్త గోపాల్ (41) లకు ఆరోగ్య పరిస్థితి బాగాలేదని స్థానిక నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రత్యేక చొరవతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లబ్ధిదారులు ధనలక్ష్మి (2.00 లక్షలు), కృష్ణ బిట్టు (1.00 లక్షలు), భాగ్య లక్ష్మీ (2.00 లక్షలు), అఫ్రీన్ బేగం (2.00 లక్షలు) లకు మంజూరు చేయించి ఈరోజు చింతల్ లోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకుల చేతులమీదుగా లబ్ధిదారుల కుటుంబసభ్యులకు అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరిని ఆదుకునే నాయకులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జగన్, డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు సుధాకర్, గుబ్బల లక్ష్మీనారాయణ, మెట్ల శీను, జల్దా లక్ష్మీనాథ్, క్రాంతి యాదవ్, రమ్మీ గౌడ్, అల్లావుద్దీన్, శ్రీనివాస్, విత్తనాల భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 9న చలో హైదరాబాద్,



ధారూర్ ఆగస్ట్ 30(ప్రజా జ్యోతి) హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో మహాసింహ్మ గర్జన కు వికలాంగులు,వితంతువులు, వృద్ధులు,ఒంటరి మహిళలు,భారీ సంఖ్యలో తరలి రావలిని జిల్లా ఎంఎస్పి మండలం ఇంచార్జ్ స్వామిదాస్ మాదిగ అన్నారు.శనివారం మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో వికలాంగుల,

వితంతువు లు వృద్ధులు,ఒంటరి మహిళలకు పెన్షన్ పెంచాలని వృద్ధులకు 4 వేలు,వికలాంగుల కు 6వేలు పెంచాలని ఎంఆర్పిఎస్ సభ సన్నాహక సదస్సు ఏర్పాటు చేస్తుందని సభలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎంఎస్పి ప్రధాన కార్యదర్శి ధారూర్ మండల ఇంచార్జ్ స్వామిదాస్ మాదిగ కోరారు.సీనియర్ నాయకులు నరేష్ మాదిగ,గ్రామ పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన నూతన తహసిల్దార్



కొడంగల్ ఆగస్టు 30 ప్రజా జ్యోతి న్యూస్ : కొడంగల్ మండల తహసిల్దారుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన దీపక్ శ్యామ్సన్. గతంలో దీపక్ శ్యామ్సన్ పూడూర్ మండల తహసిల్దారుగా, కలెక్టరేట్ లో వివిధ విభాగాల్లో సూపరిం టెండెంట్ గా పని చేశారు. కొడంగల్ లో తాసిల్దారుగా పనిచేసిన విజయ్ కుమార్ పూడూరు తాహసిల్దారుగా బదిలీ అయ్యారు. బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ కు తాసిల్దార్ కార్యాలయ అధికారులు సిబ్బంది నూతన తాసిల్దార్ కు శాలువా, పూలదండ తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన పీఏసీఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్



బషీరాబాద్, ఆగస్టు 30 ప్రజా జ్యోతి : బషీరాబాద్ మండల కేంద్రంలోని ఇంద్రనగర్ కాలనీకి చెందిన భరత్ మృతి చెందాడు.శనివారం ఈ విషయం తెలుసుకున్న సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్ మృతుని అంత్యక్రియల కోసం రూ. 5వేలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ డాక్టర్ నర్సింలు, శ్రవణ్, నర్సింలు, యాదు, రియాజ్, శేఖర్, బోనప్ప, షేక్ శభాష్, తదితరులు ఉన్నారు.

## జె ఎస్ హాస్పిటల్ వారి సౌజన్యంతో మహా అన్నదాన కార్యక్రమం



ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి వనస్థలిపురం డివిజన్ లోని జె ఎస్ హాస్పిటల్ వారు గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ జయంతి మాట్లాడుతూ దేశం రాష్ట్ర సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవదేవుడైన విజయల వినాయకుని ప్రార్థించారు అనంతరం కార్పొరేటర్ రావుల వెంకటేశ్వర రెడ్డి చింతల రవి అడిషనల్ డిసిపి తేజావత్ రాందాస్ శ్రీధర్ రామ్మోహన్ వేములయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు

# మహిళలు పిల్లలు భద్రత రక్షణ శ్రేయస్సు

### నివార నిర్ధారించడానికి కృషి

### డిసిపి సృజన లింగంపల్లిలో ఎస్ ఎస్ సి స్కూల్ అసోసియేషన్ తో సమావేశం



సైబరాబాద్ ప్రజా జ్యోతి న్యూస్ : సైబరాబాద్ మహిళా పిల్లల భద్రతా విభాగం తన పరిధిలోని మహిళలు పిల్లల భద్రత, రక్షణ శ్రేయస్సును నిర్ధారించడానికి అంకితభావంతో కృషి చేస్తోంది. ఈ వారంలో అంటే 24.08.2025 నుండి 30.08.2025 వరకు, సైబరాబాద్‌లోని షీ టీమ్స్ 152 డెకాయ్ ఆపరేషన్లు నిర్వహించాయి, 45 మంది వ్యక్తులు బహిరంగ ప్రదేశాలలో అసభ్యకరమైన చర్యలకు పాల్పడుతుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.మొత్తం 45 కేసుల్లో చిన్న చిన్న కేసులు నమోదు చేయబడ్డాయి. ప్రతివాదులంద దరికీ కౌన్సెలింగ్ సెషన్‌లు నిర్వహించబడ్డాయి.షీ టీమ్స్ వివిధ పద్ధతుల ద్వారా మహిళా బాధితుల నుండి 15 ఫిర్యాదులను కూడా స్వీకరించాయి. నివారణ అవగాహన చర్యలలో భాగంగా, వివిధ ప్రదేశాలలో 69 అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.సైబరాబాద్‌లోని మహిళా పిల్లల భద్రతా విభాగంలో 4 కౌన్సెలింగ్ సెషన్‌లు నిర్వహించబడ్డాయి.కుటుంబ కౌన్సెలింగ్ సెంటర్ /సిడిఇడబ్ల్యు సెంటర్‌లో, భార్యాభర్తల కుటుంబ వివాదాలలో దాదాపు 23 కుటుంబాలకు కౌన్సెలింగ్ ఇవ్వబడింది.వారిని తిరిగి కలిపేందుకు ప్రయత్నాలు జరిగాయి. సైబరాబాద్‌లోని యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ సైబరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. దాదాపు 125 మంది సభ్యులు పాల్గొన్నారు, వారికి మానవ అక్రమ రవాణా, (పిల్లల అక్రమ రవాణా), ఈవ్ టీజింగ్, సోషల్ మీడియా వేధింపులు, బాల్య వివాహాలు, పిల్లల హక్కులు, బాల కార్మికులు, వెంటాడటం, యాచించడం, సైబర్ బెదిరింపు, సైబర్ మోసాలు మొదలైనవి, మహిళా హెల్ప్ లైన్ 181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098, డయల్ 100 ప్రాముఖ్యత, నేరాలు 1930ఇతర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ వారంలో, నర్సింగి, రాజేంద్రనగర్, సనత్‌నగర్, మాదాపూర్ మొదలైన పోలీస్ స్టేషన్ల పరిధిలో రాత్రిపూట ఈ బృందం దాడులు నిర్వహించి, వ్యభిచారం చేస్తున్న 13 మంది ట్రాన్స్‌జెండర్‌లను ఇద్దరు మహిళలను రక్షించింది.సురక్ష కవచ్ కార్యక్రమం...ఇది నాలుగు కీలక స్తంభాలపై దృష్టి సారించిన సమగ్ర పాఠశాల భద్రతా చొరవ: భౌతిక భద్రత, సైబర్ భద్రత, మానసిక భద్రత మరియు రోడ్డు %డ% మౌలిక సదుపాయాల భద్రత. ఈ వారం సమాజం మరియు పాఠశాల భద్రతా చొరవలలో గణనీయమైన పురోగతిని సాధించింది.విద్యార్థులలో ఎక్కువ సున్నితత్వం, అవగాహనను పెంపొందించే లక్ష్యంతో అంతర్జాతీయ పాఠశాల శ్రీ రామ్ అకాడమీలో సురక్ష కవచ్ కార్యక్రమం ప్రారంభించబడింది. డిసిపి సృజన లింగంపల్లిలోని ఎస్ఎస్ సి స్కూల్ అసోసియేషన్‌తో సమావేశం నిర్వహించి, సురక్ష కవచ్ చొరవను 100 కి పైగా పాఠశాలలకు విస్తరించడం గురించి చర్చించారు .పాఠశాల మండలాల్లో ట్రాఫిక్ నిర్వహణ ఈ వారం పాఠశాల మండలాల వెలుపల ట్రాఫిక్ నిర్వహణను పరిష్కరించడానికి,



ప్రస్తుత పద్ధతులను అంచనా వేయడానికి మరియు ఆచరణాత్మక పరిష్కారాలను అన్వేషించడానికి జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీఎస్ పాఠశాల అధిపతులతో ఒక వ్యూహాత్మక సమావేశం నిర్వహించారు.

# ప్రతి ఒక్కరు తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వేయాలి

### బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర

### 18వ డివిజన్ రాములు కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన

### అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రియను పరిశీలించిన కమిషనర్ శరత్ చంద్ర



రాజేంద్రనగర్, ఆగష్టు 30 (ప్రజా జ్యోతి) ప్రతి ఒక్కరూ తడి చెత్త పొడి చెత్త వేరుచేసి వేయాలి బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 100 రోజుల ప్రణాళికలో భాగంగా శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ లోని 18వ డివిజన్ రాములు కాలనీలో తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్త పై అవగాహన,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ క్లీనింగ్ ప్రక్రి యను పరిశీలించి బండ్లగూడ జాగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర అవసరమైన సలహాలు సూచనలు చేశారు.



ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. అభివృద్ధి పనులలో ఎక్కడైనా నాణ్యత లోపాలు చేసినట్లు గుర్తిస్తే చర్యలు తప్పవన్నారు.

ప్రతి ఒక్కరు ఇండ్లలోని చెత్తను తడి చెత్త, పొడి చెత్త, హానికర చెత్తగా మూడు డబ్బాలలో వేరు చేసి మున్సిపల్ కార్యాలయం నుండి వచ్చే చెత్త ఆటోలలో మాత్రమే వేయాలన్నారు. చెత్త బండ్లలో కాకుండా రోడ్డు పక్కన బయట ఎవరైనా చెత్తని వేస్తే జరిమానా విధించడం జరుగుతుందన్నారు. వ్యాపార సముదాయ యజమానులు కూడా చెత్తను క్రమం తప్పకుండా చెత్త బండ్లోనే వేయాలన్నారు.ప్రతి ఒక్కరు ఇంటి పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు, చెత్త లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాల న్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ యాదయ్య, ఏఈఈ రాజ్ కుమార్, సానిటరీ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వార్డు ఆఫీసర్ శంకరయ్య, వర్క్ ఇన్స్పెక్టర్లు, బిల్ కలెక్టర్లు, శానిటరీ జవాన్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకునికి అనుకూలంగా

# ఓటర్ల సవరణ



**గ్రామ పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచ్ కుమ్మక్కు**

**పెద్ద తుప్పర గ్రామపంచాయతీలో 70% పైగా ఓటర్ లిస్టులో అవకతవకలు**

**ఓటర్ లిస్టులో పేర్లు వార్డులో మార్పులకు అవకతవకలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలి**

**పెద్ద తుప్పర గ్రామ యువకుడు వడ్ల ప్రవీణ్ కుమార్**

**రాజేంద్రనగర్,ఆగష్టు 30 (ప్రజా జ్యోతి)** ఓటర్ లిస్టులో పేర్లు వార్డులో మార్పులకు అవకతవకలకు పాల్పడ్డ వారిపై చర్యలు తీసుకోవాలని పెద్ద తుప్పర గ్రామానికి చెందిన యువకుడు వడ్ల ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు.తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా అన్ని గ్రామ పంచాయతీల్లో ఓటర్ లిస్టులలో అవకతవకల గురించి తెలుసుకునేందుకు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఓటర్ లిస్టులను అందుబాటులో ఉంచారు.

అయితే రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పర గ్రామపంచాయతీలో ఓటర్ లిస్టులో 70% పైగా ఓటర్లను ఇష్టం ఉన్నట్లు వార్డులకు సంబంధం లేని రీతిగా విభజించారని శనివారం పెద్ద తుప్పర గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి శశిధర్ రెడ్డి నీ గ్రామానికి చెందిన యువకులు నిలదీశారు ఓటర్ లిస్ట్ ను ఎవరికి అనుకూలంగా మార్చారని వార్డులకు సంబంధం లేని రీతిన ఒకే కుటుంబంలోని ఓట్లను మూడు నాలుగు వార్డుల్లో వేయడం వెనుక ఆంతర్యం ఏమిటి అన్నారు. మాజీ సర్పంచ్ ఆదేశాలతోనే ఓటర్ లిస్టులో బిజెపికి



సంబంధించిన సానుభూతిపరుల ఓట్లు అన్నింటిని వాళ్లకు సంబంధించిన వార్డులలో వేసి, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు చెందిన ఓటర్లను వారి వార్డులకు సంబంధం లేకుండా ఇతర వార్డులలో ఎలా వేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారిగా ఉండి ఒక మాజీ సర్పంచ్ మాటలు నమ్మి ఓటర్ లిస్టులో అవకతవకలకు పాటుపడడం ఎంతవరకు సమంజసం అన్నారు. మాజీ సర్పంచ్కు అనుకూలంగా ఉన్న గత పదేళ్ల క్రితం పెండ్లీలై వెళ్లిపోయిన మహిళల ఓట్లను తొలగించకుండా అలాగే ఉంచడం, మరణించిన వారి ఓట్లను తొలగించడంలో జాప్యం చేస్తున్నారన్నారు. వారికి ఓట్లు వేయరనే తెలిసిన వారివి మాత్రం తొలగిస్తున్నారని, వారికి అనుకూలంగా ఉన్న వారి ఓట్లను తొలగించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించే ఓటర్ లిస్ట్ ను పూర్తిగా గ్రామ ప్రజలకు అందరికీ ఓటర్లకు అనుకూలంగా ఉండే విధంగా ప్రక్షాళన చేయాలన్నారు. లేకుంటే కలెక్టర్కు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నందకిషోర్, ఎండి రఫీక్, మహేష్, అశోక్, దిద్యాల సాయిబాబా, దీద్యాల కరుణ తదితరులు పాల్గొన్నారు.గ్రామపంచాయతీ కార్యదర్శి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన డ్రాప్ ఓటర్ లిస్టులో కొన్ని అవకతవకలు జరిగాయి అనేది వాస్తవమని, గ్రామ ఓటర్లందరూ తమ దృష్టికి తీసుకువచ్చారన్నారు. వార్డుల వారీగా పొరపాటు జరిగిన వారు అందరూ దరఖాస్తు చేసుకుంటున్నారని వాటిని సవరించడానికి మూడవ తేదీ వరకు అవకాశం ఉందన్నారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే గ్రామపంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు ఓటర్ లిస్టులో అవకతవకలు జరగకుండా చూస్తామన్నారు.

# యూరియా సరఫరా చేసి రైతులను అదుకోవాలి

**మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప**

**యూరియా లేక లక్షలు వెచ్చించిన పంటలు నష్ట పోవాలా**

**యూరియా కోసం సహకార సంఘం చుట్టూ రైతుల పడిగాపులు**

**గత్యంతరం లేని పరిస్థితుల్లో వెనుదిరుగుతున్న రైతులు**

**పోలీసుల పహారాలో యూరియా పంపిణీ బాధాకరం**



**యాచారం, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వం రైతులకు న్యాయం చేయడంలో విఫలమైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయని గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసుల పహారాలో రైతులకు యూరియాను పంపిణీ చేయాల్సిన పరిస్థితి నెలకొందని మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోఆమె మాట్లాడారు. ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసి అదుకోవాలని అన్నారు. యూరియా కోసం రైతులు రోజు సహకార సంఘం కార్యాలయం చుట్టు తిరుగుతున్నారని అన్నారు. వచ్చిన యూరియా గంటలోపె అయిపోతుందని యారియా కోసం వచ్చిన రైతులు గత్యతరం లేక వేనుదిరిగి పోతున్నారని పెర్కొన్నారు. రైతులు లక్షల రూపాయల పెట్టుబ డులు వెచ్చించి పత్తి, వరి తదితర పంటలు సాగు చేస్తున్నారని సిజన్లో యూరియా వేయక పోతే రైతు నష్టపోయే అవకాశం ఉందన్నారు. యూరియా కొరతను గమనించి ప్రభుత్వం రైతులకు సరివడా యూరియాను సరఫరా చేయాలన్నారు. లేనిపక్షంలో రైతులు ప్రభుత్వంపై తిరగబడే పరిస్థితి నెలకొంటుందని తెలిపారు.

## గణనాథులను దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 30(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారంలో గల వివిధ కాలనీలలో గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు నిన్న రాత్రి జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది పున్నారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాల తో వర్ధిల్లాలని దేవుని కోరుకోవడం జరిగినది. తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకొన వలసిందిగా సూచించడం జరిగినది .ఈ కార్యక్రమంలో బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు సొంటిరెడ్డి చైతన్య అన్వర్ శ్రీనివాస్ గౌడ్ మరియు కాలనీ కమిటీ సభ్యులు కాలనీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగినది.

## నవజీవన్ నగర్ గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, ఆగస్ట్ 30 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని నవజీవన్ నగర్ కాలనీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ లక్ష్మీ గణపతి దేవాలయంలో గణేష్ మండపంలో శనివారం ఆహ్వానం మేరకు బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు రామ్మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్ కే రాజు పటేల్, కోశాధికారి దయానంద్, ఉపాధ్యక్షుడు రవీందర్, సీనియర్ అడ్వైసర్ సురేందర్ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ సురేష్ సింఘానియా, ఆర్గనైజర్ సెక్రటరీ, ఆంజనేయులు కాలనీవాసులు పాల్గొన్నారు.

## రైతులకు ఎరువులు ఇవ్వలేని అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వం నశించాలి!



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 30(ప్రజా జ్యోతి)** యూరియా కోసం సచివాలయం ముట్టడి కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసన భారీగా మోహరించిన పోలీసులు... బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల అరెస్టు.పదేండ్ల కేసీఆర్ పాలనలో ఎప్పుడూ రైతులు యూరియా కోసం లైన్లలో నిలబడాల్సిన పరిస్థితి రాలేదు.కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే "ఆనాటి రోజుల" మాదిరిగా చెప్పులు, పాస్‌బుక్కులు, ఆధార్ కార్డులు లైన్లో పెట్టే పరిస్థితి వచ్చింది.పండగరోజు సైతం వర్షంలో తడుస్తూ యూరియా బస్తాల కోసం అన్నదాతలను రోడ్ల మీద నిలబెట్టిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వం.గణపతి బప్పా మోరియా కావాలయ్య యూరియా

## గణనాథులను దర్శించుకుని పూజా కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, ఆగస్ట్ 30 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ గుడ్ సెట్ రోడ్ లో బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ గణేష్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు శుక్రవారం రాత్రి బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ కెవి రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి, రాష్ట్ర కార్మిక నాయకుడు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని గణనాధుని కోరడం జరిగిందని అన్నారు. అలాగే వినాయక మండపాల వద్ద ఎవరికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ నిమజ్జనం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బాబు జగ్జీవన్ యూత్ అసోసియేషన్ కమిటీ సభ్యులు అధ్యక్షులు, గురజాల రమేష్, బాలకృష్ణ, బాలు, కన్న, కాలనీ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు

### 25 ఎంపికకు ధరఖాస్తులు ఆహ్వానం

### ఆల్ ది బెస్ట్ అకాడమీ అధ్యక్షులు లయన్ డాక్టర్ ఇఎస్ఎస్ నారాయణ మాస్టర్



**హైదరాబాద్, ఆగస్ట్ 30 (ప్రజా జ్యోతి) :** డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ స్థాయి, ఉపాధ్యాయ రత్న రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు-25 ఎంపికకు ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమి హైదరాబాద్ వ్యవస్థాపక అధ్యక్షులు లయన్ డాక్టర్ ఇఎస్ఎస్ నారాయణ మాస్టర్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సెప్టెంబర్ 05 ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థిని, విద్యార్థులను విద్యా విజ్ఞాన బోధనతో పాటు సాహిత్య, సాంస్కృతిక, కళా, క్రీడా రంగాలలో అత్యుత్తమ క్రమ శిక్షణతో ఉత్తమ భావి భారత పౌరులుగా తీర్చిదిద్దుతున్న అధ్యపకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయుల ప్రతిభను, విద్యా సేవా నిరతిని గుర్తించి ఘనంగా సన్మానించి, సత్కరించి వారి ప్రతిభను, విద్యా సేవను ప్రోత్సహించాలనే సదుద్దేశ్యంతో, ప్రముఖ సామాజిక, సాంస్కృతిక, సాహిత్య సేవా సంస్థ 'ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమి' హైదరాబాద్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా నిర్వహించనున్న 'టీచర్స్ డే'ను హైదరాబాద్ లో సెప్టెంబర్ 07 ఆదివారం డా.సర్వేపల్లి రాధాకృష్ణన్, జాతీయ స్థాయి, ఉపాధ్యాయ రత్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల-25 ప్రదానోత్సవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పురస్కారాల ఎంపికకు ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్, విద్యా సంస్థల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అధ్యపాకుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. విద్యా బోధనతో పాటు,

కల్చరల్, స్పోర్ట్స్, ఆర్ట్స్, యోగా టీచర్స్ వారి విద్యా అర్హతల, బోధన, శిక్షణ అనుభవాల పూర్తి వివరాలు గల సర్టిఫికెట్స్, ఫోటోలు, పత్రికల క్లిప్పింగ్స్, గతంలో పొందిన అవార్డుల వివరాల జిరాక్స్ కాపీలతో పాటు 4 పాస్ పోర్ట్ సైజు ఫోటోలను ధరఖాస్తుకు జతచేసి తేది 04-09-2025 లోపు తమ ఆఫీస్ అడ్రస్ 'ఆల్ దిబెస్ట్ ఆర్ట్స్ అకాడమీ', డోర్ నెం.1-20-164, గోకుల్ నగర్, వెంకటాపురం, పోస్ట్ : తిరుమలగిరి, సికింద్రాబాద్- 15 నకు పంపాలని కోరారు. ఇతర పూర్తి వివరాలకు ఫోన్ : 9652347207 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

# ఐఎస్ఏసీఏ ఛాప్టర్ 25వ వార్షిక సదస్సును ప్రారంభించిన శిఖా గోయెల్

### ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ప్రైవసీ అనే అంశాలపై అద్భుతమైన సదస్సు




**బంజారాహిల్స్, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) :** ఐఎస్ఏసీఏ హైదరాబాద్ ఛాప్టర్ 25 సంవత్సరాల మైలురాయిని చేరుకుంది. ఈ సందర్భంగా గవర్నెన్స్, సైబర్సెక్యూరిటీ, ప్రైవసీ నిపుణులను ప్రోత్సహిస్తూ తమ 25వ వార్షిక సదస్సును విజయవంతంగా నిర్వహించింది. కాగా ఈ సదస్సులో ట్రస్టు ఏఐసీఎస్-2025, ఏఐ ఇంట్రిగేట్స్ గవర్నెన్స్, సైబర్ సెక్యూరిటీ, ప్రైవసీ ఇతివృత్తంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సదస్సును తెలంగాణ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ డైరెక్టర్ జనరల్ శిఖా గోయెల్ ప్రారంబించారు. వారితో పాటు ఐఎస్ఏసీఏ బోర్డు సభ్యులు, ముఖ్య అతిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిఖా మాట్లాడుతూ.. ఐఎస్ఏసీఏ హైదరాబాద్ 25 సంవత్సరాల వేడుకలో పాల్గొనడం ఆనందంగా ఉందని, సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో ప్రతిరోజు కొత్త సైబర్ నేరాలను నివేదిస్తూ చాలా కాల్స్ వస్తున్నాయన్నారు. జీవితాన్ని సులభతరం చేయడానికి ఉద్దేశించిన సాంకేతికత ఇప్పుడు మోసానికి సాధనంగా ఉపయోగించబడుతోందని, దీనిని ప్రతి ఒక్కరు అర్ధం చేసుకొని జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఐఎస్ఏసీఏ చాప్టర్ అధ్యక్షుడు జీసీఎస్ శర్మ, కార్యదర్శి రాజ్ పవార్, అధ్యక్షుడు శరత్ కుమార్, గూగుల్ ప్రోడక్ట్ లీడర్ మైత్రేయి గణపతి, వ్యవస్థాపక సభ్యులు నీరజ్ కపాసి,

అరిందమ్ ముఖర్జీ, సందీప్ శుక్లా సదస్సులో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులు

**దుద్దాగు, కుమ్మెరలో అప్పర్ ప్రైమరీ, చేవెళ్లలో (బాలికల) ప్రైమరీ స్కూల్స్**

**చేవెళ్ల మండల విద్యాధికారి పురం దాస్**



**చేవెళ్ల ఆగష్టు 30(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా అందరికీ నాణ్యమైన విద్య అందించే క్రమంలో కొన్ని ప్రభుత్వ పాఠశాలలలో ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభిస్తుందని చేవెళ్ల మండల విద్యాధికారి పురం దాస్ తెలిపారు. ప్రీ ప్రైమరీ కోసం రాష్ట్ర ప్రభుత్వం కొన్ని పాఠశాలల ఎన్నుకుంది. ఈ నేపథ్యంలో మండల విద్యాధికారి పురందాస్ శనివారం ప్రకటన విడుదల చేశారు. ఇందులో భాగంగా ప్రభుత్వం త్వరలో ప్రీ ప్రైమరీ తరగతలను ప్రారంబించనున్న క్రమంలో రంగారెడ్డి జిల్లాలో 72 పాఠశాలలు ఎన్నిక చేశారన్నారు. కాగా చేవెళ్ల మండలంలోని దుద్దాగు గ్రామంలో ప్రైమరి స్కూల్, కుమ్మెరలో అప్పర్ ప్రైమరీ స్కూల్, చేవెళ్ల మున్సిపాలిటీలో బాలికల ప్రైమరీ స్కూల్ మొత్తం 3 పాఠశాలలు ప్రారంభించనున్నారు. అయితే 4 ఏళ్లు ఆపై వయస్సు కలిగిన విద్యార్థిని విద్యార్థులు ప్రీ ప్రైమరీలో చేరేందుకు అర్హులన్నారు. ప్రతి పాఠశాలలో ఒక ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ (10o2 అర్హత) ఇంటర్ చదివి ఉండాలని, ఈపాఠశాలల్లో ఆయాల (అర్హత 7వ తరగతి) నియామం కొరకు ఆగష్టు 30 నుండి సెప్టెంబర్ 06 వరకు అర్హత ఉన్న స్థానిక మహిళా అభ్యర్థులు (ఎంఈఓ) మండల విద్యా కార్యాల యములో దరఖాస్తు చేసుకోవాలని

పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం స్థానిక ఎంఈఓ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

## నిబద్ధతతో కష్టపడి పని చేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుంది

**పిజెటిఏయు రిజిస్టర్ డాక్టర్ విద్యాసాగర్**

**రాజేంద్రనగర్, ఆగష్టు 30 (ప్రజా జ్యోతి)** నిబద్ధతతో కష్టపడి పని చేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్టర్ డాక్టర్ విద్యాసాగర్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ కంప్ట్రోలర్ (ఆడిట్) గా విధులు నిర్వర్తిస్తున్న ఎం. సుజాత, అసిస్టెంట్ కంప్ట్రోలర్ (పెన్షన్) గా విధులు నిర్వర్తిస్తున్న ఎచ్. రాజశ్రీ శనివారం ఉద్యోగ విరమణ చేశారు.

విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిరువురిని రిజిస్ట్రార్ డాక్టర్ విద్యాసాగర్ ఘనంగా సన్మానించారు. వీరు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. వీరు తమ




ఉద్యోగ జీవితంలో అంకితభావంతో విశ్వవిద్యాలయానికి సేవలు అందించారన్నారు. నిబద్ధతతో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందని రిజిస్ట్రార్ డాక్టర్ జిఈ.సిఎచ్. విద్యాసాగర్ అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ జాయింట్ రిజిస్ట్రార్ డి. శివాజి, విశ్వవిద్యాలయం అధికారులు, బోధన, బోధనేతర



సిబ్బంది, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, సుజాత, రాజశ్రీల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హొండా నయా మోటార్ సైకిల్ ఆవిష్కరణ

**సోమాజిగూడ,ఆగస్టు30(ప్రజాజ్యోతి) :** హొండా మోటర్ సైకిల్ మరియు స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) తమ తాజా ద్విచక్ర వాహన ఆవిష్కరణలు – సరికొత్త హొండా సీబీ125 హార్నెట్ మరియు హొండా షైన్ 100 డిఎక్స్ లను ఆవిష్కరించినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భారతీ య కస్టమర్ల మారుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా అత్యాధునిక డిజైన్, అధునాతన సాంకేతికత, ఉన్నతమైన సవారీ అనుభవాలను అందించడంలో తమ నిబద్ధతను హెచ్ఎంఎస్ఐ వెల్లడించిందన్నారు. తదుపరి తరం రైడర్ల కోసం రూపొందించబడిన హొండా



సీబీ125 హార్నెట్, "రైడ్ యువర్ రిజ్" అనే యువత స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్తోంది. ఇది గోల్డెన్ యుఎస్డి ఫ్రంట్ ఫోర్కులు, కీ ఆన్ ట్యాంక్ ఇగ్నిషన్ సిస్టమ్, యుఎస్బి ఛార్జింగ్ పోర్ట్ , చురుకైన హ్యాండ్లింగ్ కోసం 5 స్టెప్ అడ్జస్టబుల్ మోనో షాక్ అబ్జార్బర్ వంటి ఫీచర్లను ఈ విభాగం లో మొట్టమొదటి సారిగా కలిగి వుందన్నారు. స్పోర్టీ ఆకర్షణకు తోడు, సీబీ 125 హార్నెట్ డి ఆర్ ఎల్ లతో కూడిన సిగ్నేచర్ ట్విన్ ఎల్ ఈ డి హెడ్ల్యాంప్, హై-మౌంటెడ్ టర్న్ ఇండికేటర్లు, సౌకర్యవంతమైన నావిగేషన్, కాల్స్ , ఎస్ఎంఎస్ హెచ్చరికల కోసం బ్లూటూత్ అనుసంధానిత హొండా రోడ్సింక్తో 4.2-అంగుళాల టి ఎఫ్ టి డిస్ప్లేను కలిగి ఉందన్నారు.

## ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో వినాయక మండపాలను సందర్శించిన దొడ్ల వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, ఆగస్ట్ 30 (ప్రజా జ్యోతి) :** వినాయక చవితి సంధర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ డివిజన్ పరిధిలోని వాంబే కాలనీ, ధరణి నగర్, పి.జె.ఆర్ నగర్ కాలనీ లలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపాలను స్థానిక కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ శుక్రవారం రాత్రి సందర్శించి గణేష్ పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం వినాయక కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్న సమారాధన కార్యక్రమాన్ని కార్పొరేటర్ ప్రారంభించి వారి చేతులమీదుగా భక్తులకు అన్న ప్రసాదాలు సంతర్పణ చేశారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సంజీవ రెడ్డి, నాయకులు సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్, వాసుదేవరావు, శ్రీదేవి, శ్రీలత, ఎత్తరి శ్రీను, రాజు గౌడ్, భక్తులు, వినాయక కమిటీ సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నవరాత్రుల్లో పాల్గొన్న మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, మాజీ కో ఆప్షన్ సభ్యులు, సన్మానిస్తున్న నిర్వాహకులు



**కుత్బుల్లాపూర్ ఆగష్టు 30(ప్రజా జ్యోతి)** గణపతి నవరాత్రులను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ కోరారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ టెంపుల్ బస్ స్టాప్ అచటెస్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపంలో నిర్వహించిన పూజ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,నిజాంపేట్ అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి,సీనియర్ నాయకులు కోలన్ సునీల్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు తల్లారి వీరేష్, అన్నదాతలు శ్రీమతి కోలన్ లక్ష్మి నరసమ్మ, శ్రీ కోలన్ యాదిరెడ్డి పుణ్య దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు స్థానిక ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1వ పెన్షన్ విద్రోహదినాన్ని విజయవంతం చేయాలి

**రంగారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ రామారావు**



**కలెక్టరేట్ మహేశ్వరం, ఆగస్టు 30,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా ఉద్యోగ, గెజిటెడ్ అధికారుల, ఉపాధ్యాయ,కార్మిక మరియు పెన్షనర్స్ జేఏసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీన జరిగే పెన్షన్ విద్రోహదినాన్ని రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, కొంగరకలాన్ నందు ఉదయం 11 గంటలకు నల్ల బ్యాడ్జెస్ తో ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అనంతరం ఆర్ టీ సి కళ్యాణ మండపం, బాగ్ లింగంపల్లి, హైదరాబాద్ లో మధ్యాహ్నం 3 గంటలకు జరిగే సమావేశానికి జిల్లా నుండి పెద్ద ఎత్తున హాజరు కావాలని రంగారెడ్డి జిల్లా జేఏసీ కన్వీనర్ డాక్టర్ రామారావు కోరారు.

## విగ్నేశ్వరుడి పూజా కార్యక్రమంలో పాల్గొన్నరేణుక ఫర్టిలైజర్ షరాఫ్ కృష్ణ మాధవి దంపతులు

**ఆలయ మాజీ చైర్మన్ గోనెమోని శివశంకర్ ముదిరాజ్**



**మహేశ్వరం, ఆగస్టు 30,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామం జన్నైగూడ శ్రీ క్షేత్రగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నాలుగో రోజు పూజలో దంపతులు వినాయకుని దాత రేణుక ఫర్టిలైజర్ షరాఫ్ కృష్ణ మాధవి దంపతులు విగ్నేశ్వర్ పూజలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ మాజీ చైర్మన్ గోనెమోని శివశంకర్ ముదిరాజ్, డెవలప్మెంట్ కమిటీ మెంబర్స్ పిట్టల శ్రీశైలం,షరాఫ్ లక్ష్మయ్య పంతులు మురళీకృష్ణ,ఎరుకల సహదేవ్, లాలయ్య, పాశం నరసింహారావు, బాబు శ్రీశైలం,వెంకటేష్, మహేష్ సుశాంకు భక్తుల పాల్గొన్నారు,

## సైబర్ నేరాల పట్ల రక్షణశాఖ సిబ్బందికి

# అవగాహన సదస్సు



**నార్త్ జోన్ డిసిపి సాధన రష్మి పెరుమాళ్.**

**సికింద్రాబాద్ ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)** ప్రపంచం ఎంతో వేగంగా అభివృద్ధి చెందుతున్న నేటి సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న సైబర్ నేరాలు,బెదిరింపులు,ఆన్లైన్ మోసాలు,డిజిటల్ భద్రతా చర్యల పట్ల అధికారులు సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని నార్త్ జోన్ డిసిపి సాధన రష్మీ పెరుమాళ్ సూచించారు.స్థానిక రక్షణ సిబ్బందికి నార్త్ జోన్ పోలీసుల ఆధ్వర్యంలో సైబర్ నేరాల పట్ల సికింద్రాబాద్లోని బైసన్ డివిజన్లో రోపెరియా ఆడిటోరియంలో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతు రక్షణ శాఖ అధికారులు సిబ్బంది సైబర్ నేరాల పట్ల నిత్యం అప్రమత్తంగా ఉండాలని,సురక్షితమైన ఆన్లైన్ పద్ధతులు పాటించాలని, స్మార్ట్ఫోన్లు, సోషల్ మీడియా ప్లాట్ఫాం,ఆన్లైన్ ఆర్థిక లావాదేవీలను ఉపయోగిస్తున్నప్పుడు అనుసరించాల్సిన జాగ్రత్తల ప్రాముఖ్యతను సిబ్బందికి వివరించారు.సమాజంలో నేడు జరుగుతున్న సైబర్ మోసాల పట్ల డిజిటల్ అవగాహనను పెంపొందించడం,సైబర్ నేరాలను సమర్థవంతంగా పరిష్కరించడంలో సాయుధ రక్షణశాఖ దళాలు, పోలీసుల మధ్య సహకారాన్ని పెంపొందించడం కోసమే ఈ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు డిసిపి పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలువురు ఆర్మీ సిబ్బంది వారికి ఉన్న సందేహాలను డిసిపి తో చర్చించి నివృత్తి చేసుకున్నారు .అదే విధంగా వారికి ఎదురైన పలురకాల అనుభవాలను పంచుకున్నారు.అన్ని అభిప్రాయాలు,



ఆందోళనలను పరిష్కరిస్తామని పోలీసు అధికారులు హామీ ఇచ్చారు.ఈ అవగాహన సదస్సులో సుమారు 200మంది ఆర్మీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ఎసిపి రమేష్,సిఐలు నాగరాజు,శ్రీనివాస్,పలువురు ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# పలు వినాయక మండపాలను సందర్శించిన కార్పొరేటర్ హమీద్ పటేల్

**శేరిలింగంపల్లి,ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):** పలు వినాయక మండపాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేసి, అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్న కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హామీ పటేల్.వినాయక చతుర్థి నవరాత్రుల పండుగ సందర్భంగా, ఈరోజు కొండాపూర్ డివిజన్ పరిధి లోని శ్రీరాంనగర్ కాలనీ ఏ బ్లాక్,గోపాల్ రెడ్డి నగర్,ఓయూ కాలనీ,రాజా రాజేశ్వరి నగర్ లోని పార్క్ అవెన్యూ కాలనీలలో పలు గణేష్ మండపాలకు కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ హాజరై, ప్రత్యేక పూజలు చేసి ,భక్తులకు





అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆ గణనాథుడు ప్రజలందరినీ చల్లగా చూడాలని, ప్రతి ఒక్కరు అనుకున్న పనిలో విజయం సాధించాలని, అందరికీ ఆ విఘ్నేశ్వరుని ఆశీర్వాదాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరికి కూడా వినాయక చతుర్థి నవరాత్రుల పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ హమీద్ పటేల్ గారితో పాటుగా కొండాపూర్ డివిజన్ సీనియర్ నాయకులు జే.బలరాం యాదవ్,రమేష్ యాదవ్, టీ. వెంకటేష్, మొహ్మద్,నాగరాజు,అశోక్, శ్రీనివాస్, అవదీష్ నారాయణ, హనుమంత్ రెడ్డి, నరసింహ రెడ్డి, యాదిరెడ్డి, గడ్డం ప్రశాంత్, ప్రవీణ్, రిటైర్డ్ జడ్జి గోవింద్ రెడ్డి,రజనీకాంత్,శివారెడ్డి,శ్రీకాంత్, జీ.వెంకటేష్, భక్తులు, ప్రజలు, పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బోగస్ ఓట్లు తొలగించాలి

### ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవోలకు మూడిమ్యాల గ్రామస్తుల వినతి

**చేవెళ్ల ఆగస్టు 30(ప్రజా జ్యోతి):** బోగస్ ఓట్లు తొలగించాలని చేవెళ్ల మండలం మూడిమ్యాల గ్రామస్థులు కోరారు. శనివారం మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్ బీఆర్ఎస్ సీనియర్ నేతలు గోనె కరుణాకర్ రెడ్డి, నియోజక వర్గ యూత్ అధ్యక్షుడు వంగ శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవో కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం విడుదల చేసిన ముసాయిదా ఓటరు జాబితా తప్పుల తడకగా ఉందని ఆరోపించారు. గ్రామానికి ఎలాంటి సంబంధం లేని వ్యక్తులను ఓటరు జాబితాలో






చేర్చారని , సర్వే నెంబర్లు, ప్లాట్ల నెంబర్ల తో ఓటు హక్కు కల్పించారని విమర్శించారు. ఒక్కో ఇంటి నెంబర్ పై 15 ఓట్ల వరకు ఉన్నాయని, కొన్ని ఇండ్లలో హిందూ, ముస్లిం ఓట్లు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.గ్రామాల్లో ఇల్లు లేకపోయినా ఇతరుల ఇంటి నెంబర్లపై ఓటు నమోదు చేసుకుంటున్నారని తెలిపారు.వెంటనే విచారణ జరిపి బోగస్ ఓట్లు తొలగించాలని డిమాండ్ చేశారు.



చేవెళ్ల తహసీల్దార్ కృష్ణయ్య స్పందిస్తూ.. ఈ అభ్యంతరాలపై ఫామ్ 7 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, తెలంగాణ ఉద్యమకారుడు శేరి రాజు, నేతలు దర్శన్, ఆరిఫ్, ఊరడి రాములు, వెంకటేష్, గౌడిచర్ల రమేష్, గోనె మాధవరెడ్డి, అనీఫ్ మియా, మహమ్మద్, జూకంటి కృష్ణ, సూర్యాపేట మహేందర్, బ్యాగరి శివ కుమార్, సంకెపల్లి మహేందర్, కమ్మరి మహేందర్, చాకలి రాము, బాలరాజు, జంగయ్య, రఘు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధివినాయక ఉత్సవ సమితి

### -ఆల్ ఫ్రెండ్స్ అసోసియేషన్' భారీ గణనాథుడు



**హైదరాబాద్, ఆగస్ట్ 30 (ప్రజా జ్యోతి) :** జియాగూడ డోర్ బస్తీలోని ప్రఖ్యాత సోనా అండ్ సోనా హోటల్ చౌరస్తాలో శ్రీసిద్ధివినాయక ఉత్సవ సమితి, ఆల్ ఫ్రెండ్స్ అసోసియేషన్ వారు ప్రతిష్ఠించిన భారీ గణనాథుడికి ఉత్సవ నిర్వాహకులు ప్రకాశ్ గజ్రే, బీజేపీ పార్టీ సీనియర్ నేతలు శివకుమార్ యాదవ్, ఎం.కాంతిలాల్, రమేష్ చౌగ్లే, బీజేపీ జియాగూడ అధ్యక్షుడు జగదీశ్ యాదవ్ తదితరులు కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం, ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలతో పరిసరాలు మారుమ్రోగాయి. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నేతలు సుదర్శన్, జె.లక్ష్మీనారాయణ, రమేష్ చౌగ్లే, ఉత్సవ నిర్వాహకులు రాజేశ్ పాల్, ప్రవీణ్ పాల్, ప్రకాశ్ గజ్రే, సునీల్ గజ్రే, అరుణ్, అభిషేక్, వినయ్ తదితరులు పాల్గొన్నారు. మహా అన్నదాన కార్యక్రమానికి జియాగూడతో పాటు కార్వాన్, సబ్జమండి, పురానాపూల్, రహీంపురా, ఆసిఫ్ నగర్, జిర్రా, బహదూర్ పురా, రింగ్డ్, లంగర్ హౌజ్ తదితర ప్రాంతాల నుంచి కూడా వందలాది మంది భక్తులు తరలిరావడంతో పరిసరాలన్నీ కిటకిటలాడాయి. వేలాది మంది సమక్షంలో వినాయకుడికి మహా హారతి ఇవ్వడం మధురానుభూతిని కల్పించింది. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత ఉర్రూతలూగింది.

# గణనాథుడికి ఘనంగా పూజలు నిర్వహించిన జిల్లా గణేష్

**కూకట్ పల్లి, ఆగస్ట్ 30 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో గల ఆల్విన్ కాలనీ పేస్ 2, పీజేఆర్ నగర్, జయసెంకర్ కాలనీ, మహంకాళి నగర్, రాజీవ్ గాంధీ నగర్ వినాయక నవరాత్రుల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరేళ్ల శ్రీనివాస్ పట్వారీ శశిధర్ తో ఫాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ విఘ్నేస్వరుణ్ణి దర్శించుకొని తదనంతరం అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ వినాయక నవరాత్రులు అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో ఎపాటు అన్నదానం కార్యక్రమంలో నేను పాల్గొనడం అదృష్టంగా భవిస్తూ మన అందరిపైన ఆ వినాయకుడి చల్లని చూపు ఉండాలని ఆకాంక్షిం చారు.



ఈ కార్యక్రమంలో యాదగిరి, శ్రీనివాస్ రాజు, అనిత, కృష్ణరెడ్డి, గుడ్ల శ్రీనివాస్, రవి, మజర్, మురళి, బాబ్జి, సూరిబాబు, దుర్గ లాలన్, సాయి, కార్తీక్, వెంకటకృష్ణ, రెహమాన్, షఫీ, హహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# బోయినపల్లి గణపతి దేవాలయంలో పోలీస్ కమీషనర్ పూజలు



**సికింద్రాబాద్ ఆగష్టు 30 (ప్రజాజ్యోతి)** బోయినపల్లి పోలీస్ స్టేషన్ సమీపంలోని రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటు గణపతి మండపంలో శనివారం నగర పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మండపం వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వారికి పలు సూచనలు చేశారు.నిరంతరం సీసీ కెమెరాల నిఘా ఉండాలని,అదేవిధంగా నిత్యం ఇద్దరు వాలంటీర్లు అందుబాటులో ఉండాలని,అగ్నిమాపక నిరోధక పరికరాలు ఉండాలని సూచించారు.ఆయన వెంట నార్త్ జోన్ డిసిపి రష్మి పెరుమాళ్,బేగంపేట్ ఎసిపి గోపాల కృష్ణమూర్తి, బోర్డు మాజీ ఉపాద్యక్షులు జంపన ప్రతాప్ తదితరులు ఉన్నారు.

# ఓటరు జాబితాలపై రాజకీయ నాయకులతో సమావేశం

**యాచారం, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గ్రామ పంచాయతీల ముసాయిదా ఓటర్ల జాబితాలు, పోలింగ్ కేంద్రాల జాబితాలపై శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధారాణి మండలంలోని రాజకీయ పార్టీల నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు నాయకులతో జాబితాలపై చర్చించారు. ఆయా గ్రామ పంచాయతీల జాబితాల్లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టికి తేవాలని సూచించారు. హాజరైన నాయకులు జాబితాలో దొర్లిన పొరపాట్లను అధికారులకు దృష్టికి తెచ్చారు. సమావేశంలో నాయకుల అభ్యంతరాలు సలహాలు సూచనలు స్వీకరించామని ఈ మేరకు జాబితాలను సవరించనున్నట్లు తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు అభ్యంతరాల



స్వీకరణకు శనివారం సాయంత్రం 5 గంటల వరకు గడువు ముగిసిందని చెప్పారు. సవరించిన తుది జాబితాలను సెప్టెంబర్ 2న ప్రదర్శించ నున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తహసిల్దార్ అయ్యప్ప, ఎంపీఓ శ్రీలత, సూపరిండెంట్ శైలజ, ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## నిమజ్జన వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి



**సికింద్రాబాద్ ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)** న్యూ బోయినపల్లి విద్యా గణపతి ఆలయ ఆవరణలో రాణా ప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముంబై లాల్ భాగ్ విగ్నేశ్వరుడి సందర్శనకు భక్తులు పోటెత్తారు.ఈ సందర్భంగా మండపంలో పలు సాంస్కృతిక ప్రదర్శనలు ప్రదర్శించారు.ఓల్డ్ బోయినపల్లి హస్మత్ పేటకు చెందిన లాలీనిధి నృత్య అకాడమీ ఆధ్వర్యంలో కూచిపూడి నాట్య ప్రదర్శన నిర్వహించారు .అక్షర,ప్రణీత,తేజస్వి,శ్రీయాని ఆధ్వర్యంలో 30మంది చిన్నారులు నాట్య ప్రదర్శన చేసారు.అనంతరం జ్ఞాపికలు అందజేశారు.అదేవిధంగా న్యూ బోయినపల్లి చిన్నతోకట్ట హనుమాన్ నగర్ కాలనీలోని పార్వతీతనయ గణేష్ మండపంలో విగ్నేశ్వరునికి పూజలు చేసి అన్నదానం పాల్గొన్నారు.నవరాత్రుల పూజలు,నిమజ్జనం ఊరేగింపు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు గణేష్,సాయి,తనుష్, సంతోష్,నిశాంత్,మురళి,ప్రణీత్,అరుణ్ యాదవ్,శ్రీనివాస్ రెడ్డి,ప్రభుగుప్తా,ప్రభుకుమార్ గౌడ్,రాము,గౌడ్,గోవర్ధన్ రెడ్డి,జంపన రవి,రవీందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి పూజ మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్.



**కంటోన్మెంట్/సికింద్రాబాద్ ఆగస్టు 30 (ప్రజాజ్యోతి)** ఓల్డ్ బోయిన్ పల్లిలో గణేష్ నవరాత్రులు పురస్కరించుకుని నియోజక వర్గంలోని భవానినగర్ ఏకదంత యూత్ అసోసియేషన్ గణనాధుని119డివిజన్ బిఆర్ఎస్ హ్యాట్రిక్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ సందర్శించి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్బంగా ప్రజలందరు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ప్రార్ధించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ పూజ కార్యక్రమంలో కర్ర జంగయ్య ,బుర్ర యాదగిరి,దేవేందర్,పిట్ల రాజు,రాజు గౌడ్,శివ ,భరత్,రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ అభివృద్ధికి సహకరించాలని

# ముఖ్యమంత్రికి వినతి

**సికింద్రాబాద్ ఆగస్టు 30 (ప్రజా జ్యోతి)** కంటోన్మెంట్ అభివృద్ధికి తగినన్ని నిధులు కేటాయించి సహకరించాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు.ఈ మేరకు శనివారం ఆయన ముఖ్యమంత్రి కార్యాలయంలో సీఎంకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న కమ్యూనిటీ హాళ్ళకు అవసరమైన నిధులు కేటాయించి నిర్మాణాలు పూర్తిచేసి ప్రజలకు అందించేందుకు కృషి చేయాలని,నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టి పేదప్రజల సొంతింటి కలను సాకారం చేయాలని కోరారు.మారేడ్ పల్లిలోని న్యూక్లబ్ స్థలం అద్దె ప్రాతిపదికన లీజ్ హోల్డ్ ఉన్నందున ఫ్రీహోల్డ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేసి నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించేందుకు కృషి చేస్తానని తెలిపినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు.





**విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలి..**

ప్రతి విద్యార్థి తనకంటు జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో ముందుకు సాగాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అన్నారు.రెజిమెంటల్ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థినీ,విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, షూస్ అందజేసారు.లక్ష్యం బలంగా ఉంటే ఎవరైనా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని, అందుకు తానే ప్రత్యక్ష ఉదాహరణ అని అన్నారు .ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు ఉన్నత చదువులు చదువుకొని మనకు పాఠాలు బోధిస్తారని,వారి మార్గదర్శకత్వంలో విద్యాబుద్ధులు నేర్చుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని,చదువు కోసం,అదేవిదంగా పాఠశాలలో మౌలిక వసతుల కోసం ఎప్పుడైనా తనను కలవచ్చని తెలిపారు. అదేవిదంగా గణేష్ నవరాత్రుల సందర్భంగా 4వ వార్డు ఎల్ఐసి కాలనీ,3వ వార్డు మడ్ ఫోర్డ్,1వ వార్డు బాపూజీ నగర్,కంసారి బజార్,6వ వార్డు సీతారామ పురం,హనుమాన్ నగర్,5వ వార్డు మారేడ్ పల్లిలలో గణనాధుని మండపాలను సందర్శించి ,గణపతి పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ వైస్ ప్రెసిడెంట్ జంపన ప్రతాప్,అరుణ్ యాదవ్, శరత్,గౌరీశంకర్,బద్రీనాథ్ యాదవ్,నాగేష్ యాదవ్,సంతోష్ యాదవ్,అరవింద్ యాదవ్, వెంకట్రాజు,శేఖర్ ముదిరాజ్,శ్రీనాథ్, నందికంటి రవి,వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## ఓటరు జాబితాలో తప్పుల్ని సవరించాలని వినతి

**ఎంపీడీవో, తహసిల్దార్ కు బిజెపి శ్రేణుల వినతి**



**యాచారం, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):** ముసాయిదా ఓటర్ల జజాబితాల్లో దొర్లిన తప్పుల్ని సవరించాలని కోరుతూ బిజెపి శ్రేణులు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రాధారాణి, తహసిల్దార్ అయ్యప్పకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ నాయకులు మాట్లాడారు. మండలంలో ఉన్న 24 గ్రామపంచాయతీలో అనేకమైన గ్రామాల్లో ఒక వార్డుకు చెందిన ఓటర్లు మరో వార్డులోకి జంప్ చేశారని నాయకులు అధికారుల దృష్టికి తెచ్చారు. ఒక వార్డులోని ఓట్లు మరో వార్డులో నమోదు కావడం విరుద్ధమన్నారు. వార్డుల వారీగా ఓటర్లను గుర్తించి వారంతా ఒకే వార్డులో ఓటు వేసేలా చూడాలని అన్నారు. ఓటరు జాబితాల్లో ఆయా గ్రామాలకు సంబంధించిన ఓటర్లు ఉండగా వారితోపాటు ఏకంగా ఇతర రాష్ట్రాలకు చెందిన వారి ఓట్లు కూడ నమోదయ్యాయని అన్నారు. కొన్ని గ్రామాలలో లేని కులాల వారి ఓట్లు ఉన్నాయని అధికారుల దృష్టికి తెచ్చారు. తప్పుగా నమోదైన ఓట్లను వెంటనే సరి చేసి సవరించాలని కోరారు. వినతి అందజేసిన వారిలో మండల బిజెపి అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మాజి మండల అధ్యక్షులు తాండ్ర రవీందర్, గోగికర్ రమేష్, నడుకుడి కృష్ణ తదితరులు ఉన్నారు.

## హెూండా నయా మోటార్ సైకిల్ ఆవిష్కరణ



**సోమాజిగూడ,ఆగస్టు30(ప్రజాజ్యోతి) :** హెూండా మోటర్ సైకిల్ మరియు స్కూటర్ ఇండియా (హెచ్ఎంఎస్ఐ) తమ తాజా ద్విచక్ర వాహన ఆవిష్కరణలు – సరికొత్త హెూండా సీబీ125 హార్నెట్ మరియు హెూండా షైన్ 100 డిఎక్స్ లను ఆవిష్కరించినట్లు ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ భారతీయ కస్టమర్ల మారుతున్న ఆకాంక్షలకు అనుగుణంగా అత్యాధునిక డిజైన్, అధునాతన సాంకేతికత, ఉన్నతమైన సవారీ అనుభవాలను అందించడంలో తమ నిబద్ధతను హెచ్ఎంఎస్ఐ వెల్లడించిందన్నారు. తదుపరి తరం రైడర్ల కోసం రూపొందించబడిన హెూండా సీబీ125 హార్నెట్, "రైడ్ యువర్ రిజ్" అనే యువత స్ఫూర్తిని ముందుకు తీసుకువెళ్తోంది. ఇది గోల్డెన్ యుఎస్డి ఫ్రంట్ ఫోర్కులు, కీ ఆన్ ట్యాంక్ ఇగ్నిషన్ సిస్టమ్, యుఎస్బి ఛార్జింగ్ పోర్ట్ , చురుకైన హ్యాండ్లింగ్ కోసం 5 స్టెప్ అడ్జస్టబుల్ మోనో షాక్ అబ్జార్బర్ వంటి ఫీచర్లను ఈ విభాగంలో మొట్టమొదటి సారిగా కలిగి వుందన్నారు. స్పోర్టీ ఆకర్షణకు తోడు, సీబీ 125 హార్నెట్ డి ఆర్ ఎల్ లతో కూడిన సిగ్నేచర్ ట్విన్ ఎల్ ఈ డి హెడ్‌ల్యాంప్, హై-మౌంటెడ్ టర్న్ ఇండికేటర్‌లు, సౌకర్యవంతమైన నావిగేషన్, కాల్స్ , ఎస్ఎంఎస్ హెచ్చరికల కోసం బ్లూటూత్ అనుసంధానిత హెూండా రోడ్‌సింక్‌తో 4.2-అంగుళాల టి ఎఫ్ టి డిస్ప్లేను కలిగి ఉందన్నారు.

# నిరంతర కృషితో లక్ష్యాన్ని సాధించాలి









**చేవెళ్ల ఎస్ఐ సంతోష్ రెడ్డి, తేజస్విని**

**ఘనంగా చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాల ఫ్రెషర్స్ పార్టీ**

చేవెళ్ల ఆగస్టు 30(ప్రజా జ్యోతి): పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర కృషితో విద్యార్థులు అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని చేవెళ్ల ఎస్ఐ సంతోష్ రెడ్డి తేజశ్రీ అన్నారు. శనివారం చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో కేజీఆర్ ఫంక్షన్ హాల్ లో శ్రీ చైతన్య జూనియర్ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఫ్రెషర్స్ పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక ఎస్సైలు సంతోష్ రెడ్డి, తేజస్విని పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పట్టుదల నిరంతర కృషితో మాత్రమే తమ లక్ష్యాలను సాధించుకోవాలని గొప్ప సంకల్పాలు కలిగి వాటిని కష్టపడి సాధించుకోవాలని కోరారు. జీవితంలో ఉన్నతంగా ఎదగాలని కళాశాలకు తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు ప్రాముఖ్యతను తీసుకురావడానికి కృషి చేయాలన్నారు.

రిటైర్డ్ బ్యాంక్ మేనేజర్ గోపాల చారి మాట్లాడుతూ... విద్యార్థులు ఆధ్యాత్మిక జీవనం పదంలో నడుస్తూ మంచి నైతిక విలువలను ఎంచుకోవాలన్నారు. మంచి భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని సూచించారు. ఉత్తమ విద్యార్థులకు సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థులకు చెక్కులను అందజేశారు.

కళాశాల ప్రిన్సిపల్ శేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రణాళిక బద్ధంగా చదువుకొని ఉత్తమ మార్కులు సాధించాలని కోరారు. శ్రీ చైతన్య కళాశాలలో ప్రత్యేకమైన విద్యా బోధనలతో విద్యార్థులను మంచి స్థాయికి తీసుకెళ్లడమే మా లక్ష్యం అన్నారు. అనంతరం ఉత్తమ విద్యార్థులను అభినందించి విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థుల కార్యక్రమాలు నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మనోహర్ రెడ్డి, శ్రీకాంత్, రఘుపతి రెడ్డి, విద్యార్థుల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



**చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్**

**సీఎం సహాయనిది చెక్కులు పంపిణీ చేసిన భీమ్ భరత్**

చేవెళ్ల ఆగస్టు 30(ప్రజా జ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పామెన భీమ్ భరత్ అన్నారు. శనివారం సీఎం సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భీమ్ భారత్ మాట్లాడుతూ... అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రులలో చికిత్స పొందుతున్న బాధితులకు సీఎం సహాయనిధి వరమని అన్నారు. వేలమంది పేద మధ్యతరగతి ప్రజలకు ప్రతి ఏటా సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతన అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజల కొరకు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మొయినాబాద్ మండల అధ్యక్షులు మాణయ్య, మాజీ ఎంపిటిసి కేబుల్ రాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జయపాల్ రెడ్డి భాకారం మాజీ సర్పంచ్ వెంకటరెడ్డి, ఫిషర్మెంట్ మండల అధ్యక్షుడు బిక్షపతి విట్టల్ యాదవ్ అజీత్ నగర్ గ్రామ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి నరేందర్ మాజీ ఎంపిటిసి గణేష్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భార్గవ్ రామ్, దామరపల్లి మాజీ సర్పంచ్ యాదయ్య కొమరబండ గ్రామ అధ్యక్షులు సుభాష్ చంద్రబోస్ మాధవరెడ్డి శ్రీపాల్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణపై సమావేశం



చేవెళ్ల ఆగస్టు 30(ప్రజా జ్యోతి): చేవెళ్ల మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఓటర్ల జాబితా సవరణలపై సమావేశాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి హిమబిందు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామపంచాయతీల వారీగా ఓటర్ల జాబితా ముసాయిదా, పోలింగ్ స్టేషన్ల పబ్లికేషన్ వివరాలు వివరిస్తూ సంబంధిత రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు.ప్రస్తుతం చేవెళ్ల మండలంలో 25 గ్రామపంచాయతీలు, 218 వార్డులు, కలిపి 35437 మంది ఓటర్లు ఉన్నారని అధికారుల వివరాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణలపై ఎవరైనా అభ్యంతరాలు ఉంటే వాటిని తక్షణమే తెలియజేయాలని కోరారు. సమావేశంలో గ్రామపంచాయతీలో ఒకే కుటుంబంలోని ఓటరు వేరువేరు వార్డులలో వచ్చారని అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అలాగే పోలింగ్ కేంద్రం విషయంలో నాంచేరి, ఇంద్రారెడ్డి నగర్ ఓటర్లు అభ్యంతరం తెలిపారు. దానికి సంబంధించి పోలింగ్ కేంద్రం విషయంలో అధికారులతో మాట్లాడుతామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికలకు అందరూ సహకరించాలని కోరారు.ఈ సమావేశానికి చేవెళ్ల ఎస్ఐలు సంతోష్ రెడ్డి తేజశ్రీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు

